ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

గురువారం 17 ఏప్రిల్ 2025



ఉష్ణోగ్రత

గరిష్ఠం 39.8

కనిష్ఠం 18.5

దెబ్బతిన్న పంటల పరిశీలన



పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి హిమబిందు

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలుల వర్షానికి దెబ్బతిన్న పంటలను షాద్‌నగర్ ఉద్యానవన శాఖ అధికారి హిమబిందు బుధవారం పరిశీలించారు. మండల పరిధి దేవునిపల్లి గ్రామంలో రైతు జంగయ్యకు చెందిన నాలుగు ఎకరాల బొప్పాయి పంట సగానికి పైగా నష్టం జరిగింది. అలాగే స్వప్నకు చెందిన ఏడు ఎకరాల మామిడి తోటలో 30 శాతం కాయలు నేల రాలాయి. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.



ఇసుక బజార్‌తో దళారులకు చెక్

గత ప్రభుత్వం హయాంలో

రెచ్చిపోయిన ఇసుకమాఫియా

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే

మల్‌రెడ్డి రంగారెడ్డి

7



ఏర్వగూడలో వాగు పక్కన పారబోసిన చెత్త

అభివృద్ధిలో అట్టడుగున!

తొమ్మిది అంశాలను

పరిగణనలోకి తీసుకున్న కేంద్రం

జిల్లాలో అట్టడుగు స్థానంలో

పర్వేద, ఇరుక్కుంట తండా,

ఏర్వగూడ, టంగటూరు, కాచారం

ఆగమాగంగా పల్లె

ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు

దిష్టిబొమ్మల్లా శ్మశాన వాటికలు,

అధ్వానంగా రోడ్లు

నిధుల కొరత.. కొరవడిన

అధికారుల పర్యవేక్షణ

పట్టించుకోని ప్రజాప్రతినిధులు


కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఇటీవల విడుదల చేసిన సుస్థిరాభివృద్ధి సూచికలో శంకర్‌పల్లి మండలం పర్వేద, ఇరుక్కుంట తండా, ఏర్వగూడ, టంగటూరు గ్రామాలు... శంషాబాద్ మండలం కాచారం గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచాయి. ఈ గ్రామాల్లో పారిశుధ్యం, డంపింగ్ యార్డు, నర్సరీలు, ప్రకృతి వనాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలలో జరిగిన అభివృద్ధి, సుపరిపాలన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదర్శ గ్రామాలను ప్రకటించింది. ఈ జాబితాలో పైన పేర్కొన్న గ్రామాలు అట్టడుగు స్థానంలో నిలిచి అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి.

సుపరిపాలన ఆధారంగా గ్రామాల జాబితా విడుదల

శంకర్‌పల్లి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఇటీవల సుస్థిరాభివృద్ధి సూచిక విడుదల చేసింది. ఇందులో శంకర్‌పల్లి మండలంలోని పర్వేద, ఇరుక్కుంట, ఏర్వగూడ, టంగటూరు గ్రామాలు అభివృద్ధిలో చిట్టచివరి జాబితాలో నిలిచాయి. మహానగరానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు అట్టడుగులో ఉండటం గమనార్హం. పంచాయతీలలో జరిగిన అభివృద్ధి, సుపరిపాలన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామాలుగా ప్రకటించింది. కాగా 2022-23 నాటికి దేశంలోని గ్రామాలు సాధించిన అభివృద్ధి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ పురోగతి సూచికలను విడుదల చేసింది. పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, చిన్నారులకు సౌకర్యాల కల్పన, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం-పచ్చదనం, మౌళిక వసతుల్లో స్వావలంబన, సామాజిక న్యాయం -భద్రత, సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన

మిగతా 8వ పేజీలో...

గ్రామాల వారీగా కేంద్రం గ్రేడింగ్	
పర్వేద	46.76
కాచారం	48.96
ఇర్రికుంట తండా	49.56
ఎర్వగూడ	50.14
టంగుటూరు	51.05



ఇరుక్కుంట తండాలో మూతపడ్డ పాఠశాల

ఏర్వగూడలో సిమెంటు రోడ్డు దుస్థితి

పర్వేదలో అసంపూర్తిగా బస్ షెల్టర్

టంగటూరు శ్మశాన వాటికలో బీరు సీసాలు

రహదారి సౌకర్యం ఉన్నా అభివృద్ధి శూన్యం



రెండు వైపులా రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు. క్రీడా ప్రాంగణం, శ్మశాన వాటిక మందుబాబులకు నిలయంగా తయారయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా వైద్య సేవలు నామమాత్రంగా తయారయ్యాయి. ఆదివారం అయితే తాళం తీయరు.

బద్దం నర్సింహారెడ్డి, టంగటూరు మాజీ సర్పంచ్

శిశుసంక్షేమశాఖ అధికారి సంధ్యారాణి సరెండర్

» డీఆర్‌డీఏ పీడీకి అదనపు బాధ్యతలు

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి సంధ్యారాణిని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖకు బుధవారం సరెండర్ చేసినట్లు కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారిగా పనిచేస్తున్న శ్రీలతకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటనలో వెల్లడించారు.

పాత గ్రంథాలయాన్ని పశువుల ఆసుపత్రికి కేటాయించాలి

» లైఫ్‌స్టాక్ అసిస్టెంట్ రాఘవేందర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

యాచారం, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పాడిపశువులకు వైద్యమందక గోస తీస్తున్న వైనంపై 'ఆంధ్రజ్యోతి'లో ఈనెల 3న ప్రచురితమైన 'మూగరోదన' కథనానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు. బుధవారం తాటిపర్తిలో శిథిలావస్థకు చేరిన పాత పశువుల ఆసుపత్రిని లైఫ్‌స్టాక్ అసిస్టెంట్ రాఘవేందర్ సందర్శించారు. దీని మరమ్మతుల కోసం కనీసం రూ. 2.50లక్షల వ్యయమవుతుందని రైతులు చెప్పారు. దానిని కూల్చి కొత్త భవనం కట్టించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, గ్రామంలో ఉన్న పాత గ్రంథాలయాన్ని పశువుల ఆస్పత్రికి కేటాయించాలని ఎంపీడీవో జి.నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బర్ల శివకుమార్‌ను రాఘవేందర్ ఆదేశించారు. కాగా, సమస్యపై అధికారులు స్పందించేలా చేసిన 'ఆంధ్రజ్యోతి'కి గ్రామ మాజీ సర్పంచ్ దూస రమేష్‌తో పాటు పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు. పత్రికలో వచ్చిన కథనంతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా స్పందించారు. తక్షణమే గ్రామానికి లైఫ్‌స్టాక్ అసిస్టెంట్‌ను నియమించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

'భూ భారతి' రిజిస్ట్రేషన్లు షురూ!

గతంలో కంటే వేగవంతంగా ప్రక్రియ.. నిలిచిన 'ధరణి' పోర్టల్ సేవలు



మొయినాబాద్‌పేటలో రిజిస్ట్రేషన్ చేయిస్తున్న వృద్ధురాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తెచ్చిన రెవెన్యూ చట్ట ప్రకారం వ్యవసాయ భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు 'భూ భారతి' పోర్టల్ ద్వారా ప్రారంభమయ్యాయి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేసే 'ధరణి' పోర్టల్‌ను శాశ్వతంగా రద్దుచేసి దీని స్థానంలో ' భూభారతి' పోర్టల్‌ను ప్రారంభించింది. తొలుత రాష్ట్రంలో ఎంపిక చేసిన అయిదు మండలాల్లో ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. మిగతా అన్నిచోట్ల జూన్ 2 నుంచి ఈ సేవలు ప్రారంభిస్తామని తెలిపింది. అయితే అనూహ్యంగా అన్ని మండలాల్లో 'భూ భారతి' పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు పెట్టింది. బుధవారం ఉదయం అన్ని మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్లకు లాగిన్ ఇచ్చి కొత్త విధానంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించారు. డిప్యూటీ తహసీల్దార్లు లేని చోట్ల తహసీల్దార్లే లాగిన్ తీసుకున్నారు. ఈ విధానం కొత్త కావడంతో కొన్నిచోట్ల సాంకేతిక ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే సరిచేసి రిజిస్ట్రేషన్లు సజావుగా కొనసాగించారు.

పెద్దగా మార్పులేమీ లేకుండా..

ధరణి పేరు మినహా మిగతా పెద్దగా మార్పులేమీ లేకుండానే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు భూభారతి పోర్టల్ ద్వారా జరుగుతున్నాయి. అయితే గతంలో కంటే వేగవంతంగా ఈ ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారు సమయం ఆదా అవుతుందని సంతోషపడుతున్నారు. కందుకూరులో రిజిస్ట్రేషన్లు సకాలంలో ప్రారంభం కాలేదు. పోర్టల్‌లో లాగిన్ కావడడానికి కొంత సమయం పట్టింది. అయితే ఈ సమస్యను వెంటనే పరిష్కరించారు. కొంత ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ బుధవారం స్లాట్లు బుక్ చేసుకున్న వారికి సకాలంలోనే రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు. గతంలో ధరణి ద్వారా రిజిస్ట్రేషన్లు చేసే సమయంలో సాంకేతిక ఇబ్బందులు వచ్చి ఆలస్యం జరిగితే ఆ మేర సమయాన్ని పొడిగించి రాత్రి అయినా రిజిస్ట్రేషన్లు చేసే వారు. ఇపుడు ఈ పరిస్థితి లేదు. సర్వర్ వేగవంతంగా ఉండడంతో రిజిస్ట్రేషన్లు చకచకా జరుగుతున్నాయి.



మాట్లాడుతున్న సురేంద్రమోహన్

ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

» సహకార సంఘాల కమిషనర్ సురేంద్రమోహన్

మేడ్చల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రైతు ఉత్పత్తిదారులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సహకార సంఘాలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పది వేల రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు వివరించారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి గాను రాష్ట్రంలోని 32 జిల్లాల్లో 311 ప్రాథమిక వ్యవసాయ రైతు సేవా సహకార సంఘాలను గుర్తించినట్లు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 9 సంఘాలు, రంగారెడ్డి జిల్లాలో 14 సంఘాలు, వికారాబాద్ జిల్లాలో 13 సంఘాలను ప్రాథమికంగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎఫ్‌పీవో విధులు, ఆర్థిక సంబంధమైన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ రిజిస్ట్రార్ జి.శ్రీనివాసరావు, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ ఎండీ అన్నపూర్ణ, ఎఫ్‌పీవోల నిర్వహణ గురించి తెలియజేశారు. ఫార్మర్ హార్టికల్చర్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ చక్రపాణి, సహజ వ్యవసాయ రైతు ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వం చేత అందిస్తున్న సదుపాయాలను, లక్ష్యాలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి టి.వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధికారి సుధాకర్, వికారాబాద్ జిల్లా అధికారి నాగార్జున, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ ప్రిన్స్‌పాల్ వెంకన్న, ధాత్రిదేవి, సంగీత, సురేఖ, అనితలతో పాటు మూడు జిల్లాల్లోని సహకార అధికారులు, 36 సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచి సదస్సులు

భూ భారతిపై అవగాహన కార్యక్రమాలు

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతీ మండలంలో సదస్సులు నిర్వహించనున్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా చట్టంపై అవగాహన కల్పించనున్నారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు కలెక్టర్ సి. నారాయణరెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 17వ తేది నుంచి 30వ తేది వరకు భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి రోజు ఈనెల 17న ఉదయం 10.30 గంటలకు షాద్‌నగర్ మండలంలో, మధ్యాహ్నం 2.30 గంటలకు కేశంపేట మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించనున్నారు. ఈనెల 19న ఉదయం 10.30 గంటలకు ఆమనగల్లు, మధ్యాహ్నం 2.30 గంటలకు తలకొండపల్లి మండలంలో అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. ఈనెల 21వ తేదీన ఉదయం చేవెళ్ల మండలం, మధ్యాహ్నం శంకర్‌పల్లి మండలం, ఈనెల 22న కొందుర్గు, మధ్యాహ్నం చౌదరిగూడ మండలం, ఈనెల 23న ఉదయం మాడ్గుల, మధ్యాహ్నం యాచారం మండలంలో

మిగతా 8వ పేజీలో...



ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కలెక్టర్

భూ భారతి చట్టంపై ఈ నెల 17 నుంచి 30వ తేది వరకు మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలని పక్కాగా ఉందన్నారు. కొనుగోలు, అమ్మకం దారునికి, మ్యుటేషన్ సందర్భంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలన్నారు. నోటీసు అమలు చేసిన అనంతరం ఏమైనా అభ్యంతరాలు ఉంటే పలువురి వాదనలు విని పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పరిష్కరించాలన్నారు. భూ భారతిలో హక్కుల రికార్డ్‌లో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులో నోడల్ అధికారిగా ఆర్డీవోలు వ్యవహరిస్తారని తెలిపారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలని అన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే భూమి ఉన్నవారికి భూ ఆధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో నేటి నుంచి (గురువారం) జరగబోయే అవగాహన సదస్సులు ప్రజలకు అర్థమయ్యేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలియజేశారు.

'ఆంధ్రజ్యోతి' విజేతలకు బహుమతులు



32 ఇంచుల టీవీ అందుకుంటున్న మూడో బహుమతి విజేత ఎం.చెన్నయ్య



రెండో బహుమతి విజేతగా నిలిచిన గాదిరాజ్ రవిచంద్రకు ఫ్రిజ్ అందజేస్తున్న డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ రవి

'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా కార్ అండ్ బైక్ రేస్ హైదరాబాద్ యూనిట్ డ్రాలో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. రెండో బహుమతి విజేతగా నిలిచిన గాదిరాజు సువర్ణ లక్ష్మి తరపున ఆమె కుమారుడు గాదిరాజ్ రవిచంద్రకు రిఫ్రిజిరేటర్, మూడో బహుమతి విజేతగా నిలిచిన ఎం.చెన్నయ్యకు 32 ఇంచుల టీవీని 'ఆంధ్రజ్యోతి' తరపున డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ రవి అందజేశారు.

-హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి)

ఆర్‌ఎంపీల ఆగడాలను అరికట్టండి

» జిల్లా వైద్యాధికారికి ఐఎంఏ ఫిర్యాదు



షాద్‌నగర్ ఐఎంఏ నాయకులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో అర్హత లేకున్నా ఆసుపత్రులను నెలకొల్పి వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ షాద్‌నగర్ శాఖ జిల్లా వైద్యాధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. శాఖ అధ్యక్షుడు డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావును కలిశారు. ఇటీవల అర్హతలేని ఆర్‌ఎంపీలు వైద్యం చేస్తున్న ఆసుపత్రులను తనిఖీ చేసి, సీజ్ చేసినా తిరిగి యథావిధిగా వారు వైద్యం చేస్తున్నారని వివరించారు. షాద్‌నగర్ పట్టణంలో ఆర్‌ఎంపీల వైద్యం ఆగే వరకు ఐఎంఏ పోరాటం చేస్తుందని తెలిపారు. తాము ఇచ్చిన ఫిర్యాదును, చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుని తప్పక చర్యలు తీసుకుంటానని డీఎంహెచ్‌వో హామీ ఇచ్చారని డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఐఎంఏ సభ్యుడు డాక్టర్ రమేష్‌బండారి, డాక్టర్ కార్తీక్‌చంద్ర, డాక్టర్ అనురాగ్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు.

కాశీంపూర్ ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి

బషీరాబాద్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కాశీంపూర్ గ్రామ ఇందిరానగర్ ఎస్సీ కాలనీ ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. బుధవారం కాలనీలో కొత్తగా బోరు వేసి చోటుకు మహిళలు చేరుకుని బిందెలతో నిరసన తెలిపారు. వారు మట్లాడుతూ.. సింగిల్‌ఫేజ్ మోటార్ పాడై నీటి సమస్య తలెత్తిందని, దానికి మరమ్మతులు చేయించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు రాక, ఉన్న ఒక్క డైరెక్టు బోరూ పనిచేయక దూరం నుంచి నీటిని మోసుకొచ్చుకుంటున్నామని అన్నారు. నీటి సమస్యపై ఎమ్మెల్యేకు చెబితే మూడు నెలల కిందట బోరు వేయించారని, దానికి మోటారు బిగించలేదని, నీటి పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ప్రజలన్నారు. ఉన్నతాధికారులైనా సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు.



మోటారు వేయని బోరు వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

చేవెళ్ల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టితే చర్యలు తప్పవని చేవెళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారి మణిహారిక హెచ్చరించారు. చేవెళ్లలో రోడ్ల స్థలంలో చేపట్టిన నిర్మాణాలు, డబ్బాలను బుధవారం ఆమె ట్రాఫిక్ సీఐ వెంకటేశంతో కలిసి తొలగించారు. అనంతరం మాట్లాడుతూ.. రోడ్లను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. ఆక్రమణలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులొస్తున్నాయని, వ్యాపారులు, ఇళ్ల యజమానులు రోడ్లపై నిర్మాణాలు, ఆక్రమణలకు చేపట్టవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.



రోడ్డుపై వేసిన డబ్బాలను తొలగిస్తున్న అధికారులు

న్యాయవాదులకు అండగా ఉంటా

షాద్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కోర్టు న్యాయవాదులకు అండగా ఉంటానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్‌రావు అన్నారు. బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో గెల్చిన సభ్యులు బుధవారం అసోసియేషన్ చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ.. జూనియర్లు, సీనియర్లు అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అసోసియేషన్‌లో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, రమేష్, లింగంగౌడ్, జయమ్మ, రహీమొద్దీన్, శ్రీశైలం, విజయకుమార్‌గౌడ్, విజయభాస్కర్, శ్రీనివాస్, రూపాసింగ్ పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

మహిళా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

దుద్యాల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈర్లపల్లి గ్రామ ఐక్య సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సరిత, కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి విజ్జిబాయిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీసీ రాంచంద్రయ్య, వీవోఏ మల్కప్ప, లక్ష్మి పాల్గొన్నారు.

అనంతపద్మనాభస్వామి ఆలయ పాలకవర్గం ఏర్పాటు

కొత్తూర్, ఏప్రిల్16(ఆంధ్రజ్యోతి): పెంజర్లలో గల శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులతో ఎండోమెంట్ ఈవో రామశర్మ, ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి బుధవారం ప్రమాణం చేయించారు. ఐదుగురు కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. ఛైర్‌పర్సన్‌గా బెజవాడ అనితారెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పోశమోని శంకర్, దేశాల రమేష్, మామిడి పద్మారెడ్డి, కుమ్మరి రమేష్ మెంబర్లుగా ఎంపికయ్యారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. నూతన కమిటీని సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారమందిస్తానని చెప్పారు. స్వయం భూ అనంతపద్మానాభుడిని దర్శించుకుంటే కోరికలు నేరవేరుతాయన్నారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద అనంతపద్మనాభాలయం ఇక్కడ ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కొత్తూర్ మాజీ జడ్పీటీసీ ఎం.శ్యాంసుందర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ అనితారెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో కొత్తూర్ మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అంజమ్మ పాల్గొన్నారు.



నూతన పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

రాజ్యాంగాన్ని రక్షించుకోకుంటే అధోగతే...

రాజ్యాంగాన్ని రక్షించుకోకుంటే ప్రజలు అధోగతి పాలవకతప్పదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. మక్తగూడ, గుడూర్, మల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నిర్వహించిన జై బాపు, జై భీం, జైసంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులను అణచివేతకు రాజ్యాంగాన్ని మారుస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారన్నారు. దేశాన్ని పాలించిన గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పాటించి, ప్రజలను ఏకతాటిగా నిలిపాయన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్యాంగంపై ప్రజలను చైతన్య పరిచేందుకు జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని, త్వరలో మరిన్ని పథకాలు తెస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ కొత్తూర్, షాద్‌నగర్ మున్సిపాలిటీల అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, చెన్నయ్య, నాయకులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, నర్సింహ, విశ్వం, పి.రఘు. బాబర్‌ఖాన్, ఇబ్రహీం, బాల్‌రాజ్‌గౌడ్, దయానంద్‌గుప్తా, బాల్‌శౌర్‌రెడ్డి, సురేందర్, కె.కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి,కుమారస్వామిగౌడ్, దర్శన్, సాయిలు, సంజీవ, రాందాస్, రాజు, శేఖర్, జె.రవి, మల్లేష్ పాల్గొన్నారు.

కార్మిక ఆర్థిక దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నరసింహ

శంషాబాద్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కార్మికుల ఆర్థిక దోపిడీని అరికట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. శంషాబాద్‌లోని ఓ హోటల్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్ కార్పొరేట్ కంపెనీలుల ఝార్ఖండ్, ఒడిషా, చత్తీస్‌ఘడ్, బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చి తక్కువ వేతనంతో పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. 12నుంచి 14గంటలు పనిచేయించుకొని శ్రమను దోపిడీ చేస్తున్నారన్నారు. భవణ నిర్మాణ కార్మికుల బోర్డులో అవకతవకలున్నాయన్నారు. నిధులను కార్మికుల కోసం ఖర్చుచేయడం లేదన్నారు. వలస కార్మికుల సంక్షేమ బోర్డు ఉం దన్న విషయం కూడా కార్మికులకు తెలియదన్నారు. దీనిపై అడ్డాల వద్ద లేబర్ అధికారులు కార్మికులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ కార్మిక సంఘం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.. అడ్డాల వద్ద సదుపాయాలు కల్పించాలన్నారు. 21న ఉదయం 10గంటలకు శంషాబాద్ బస్టాండ్ నుంచి ఎంఎంఆర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామాస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి నరసింహారెడ్డి, గిరి పాల్గొన్నారు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

శంషాబాద్ రూరల్: మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అన్నారు. శంషాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల చర్యలను దూకుడిగా అమలు చేస్తోందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. వాటి రద్దుకు మే 20న దేశవ్యాప్తం సమ్మె చేస్తామన్నారు. ఈ నెల 26న కాటేదాన్‌లో సంఘాల జిల్లా సదస్సును నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దత్తునాయక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి, గిరి, రుద్రకుమార్, రామ్మోహన్, మండల కార్యదర్శి మల్లేశ్, జె.సామిల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను
సద్వినియోగం చేసుకోవాలి

దుద్యాల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ జయకృష్ణ అన్నారు. బుధవారం దుద్యాల మండలం చిలుముల్ మైలారం, పోలేపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సిములుగౌడ్, వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లేశ్, వెంకటయ్యగౌడ్, చంద్రయ్య, జయరాములు, నర్సిములు, సెక్రటరీ రమేశ్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజేశ్‌రెడ్డి తదితరులు

కరణంకు నంది ఉగాది పురస్కారం ప్రదానం



అవార్డును అందుకుటున్న పురుషోత్తంరావు

తాండూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి):తాండూరు ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ, సామాజికవేత్త, న్యాయవాది కరణం పురుషోత్తంరావుకు ఉగాది నంది పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని జయ ఇంటర్నేషనల్ హోటల్‌లో మంగళవారం రాత్రి ఉజ్వల సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, దైవజ్ఞశర్మల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. 42 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో తాండూరు సెగ్మెంట్‌లో రాజకీయ, సేవారంగాల్లో పనిచేసినందుకు ఈ అవార్డును, ప్రశంసాపత్రాన్ని బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపతి డాక్టర్ వీరభోగ వసంతరాయ, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్.ఆర్ పార్థసారధిరెడ్డి, బ్యాంకు డైరెక్టర్ జి.శ్రీలత, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బియ్యం అని
ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు

వికారాబాద్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వొస్తున్నాయని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం ఫోర్టిఫైడ్ రైస్ అని ఇందులో అవసరమైన విటమిన్లు కలిపి పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రైస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల్లో భయం కల్గించేలా వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని, ప్లాస్టిక్ బియ్యాన్ని ప్రభుత్వం ఎందుకు సరఫరా చేస్తుందని ఆయన అన్నారు.

చైల్డ్ కేర్ హోం తనిఖీ



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లా సెమీ అర్బన్ నివేదిక కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ పరిధి ధన్నారంలో గల స్వామీ వివేకానంద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ హాస్టల్, పాఠశాలను అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తనిఖీ చేశారు. బుధవారం జిల్లా శిశుసంక్షేమాధికారి జయసుధ కలిసి ఆయన సందర్శించి పాఠశాల, హాస్టల్ రికార్డులను పరిశీలించారు. డార్మెటరీలు, వాష్‌రూమ్‌లను తనిఖీ చేశారు. పిల్లలకు భద్రత, ఆరోగ్య పరీక్షలు, భోజనం ఎలా అందిస్తున్నారు? అను అంశాలపై వార్డెన్లను అడిగారు. సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రతీనెల హెల్త్ చెకప్ చేయించాలన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

కీసర, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని బుధవారం కీసర సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చేశారు. స్లాట్ బుకింగ్‌తో ఆస్తుల కొనుగోలుదారులకు, విక్రయదారులు ఇబ్బందులు కలుగుతాయన్నారు. స్లాట్‌లకు ఆన్‌లైన్ సమస్యలొస్తాయన్నారు. డాక్యుమెంటేషన్ పనితో జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు స్లాట్ బుకింగ్‌తో తమ బతుకులు రోడ్డున పడతాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్లాట్ బుకింగ్ సిస్టంను రద్దు చేయాలన్నారు. పాత విధానాన్ని పునరుద్ధరించాలని సబ్‌రిజిస్ట్రార్ ఉమాదేవికి వినతిపత్రం ఇచ్చారు.



కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పేదల కోసమే సాహసోపేత నిర్ణయాలు

కడ్తాల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): పేదల శ్రేయస్సు, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రైవేటు వైద్యానికి ఆర్థికసాయం చేస్తోందని తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 33మందికి రూ.14.5లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మైసిగండి ఎమ్మార్డీ గార్డెన్‌లో ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ, భూ భారతి అమలు, ఇందిరమ్మ ఇళ్లు, కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తూ దేశంలో ఆదర్శ పాలన సాగిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణను రోల్‌మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దే పనులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీల పసలేని విమర్శలు, ఆరోపణలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఆ పార్టీలు ఉనికి కోసమే పాకులాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ ఐళ్ల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ స్పోక్స్ పర్సన్ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బిక్యా, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వై.నర్సింహ, సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల బాధ్యులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బిచ్యా, లక్ప్తి, శేఖర్‌గౌడ్, నరేశ్‌నాయక్, హీరాసింగ్, నరేందర్, బోసురవి, బాల్‌రాజ్, జవహర్‌లాల్, కిషన్, తులసీరామ్, రాంచందర్, చందోజీ, పి.రాములు,వీరయ్య,ఇమ్రాన్,రామకృష్ణ, సత్యం,శంకర్, సుమన్, మల్లేశ్, జంగారెడ్డి, వెంకటిరెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.

బీజేపీ విధానాలతో ముప్పు

ఆమనగల్లు: బీజేపీ విధానాలతో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, సంవిధాన్ పరిరక్షణకు పౌరులంతా బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. రానుంతల తండా, పెద్ద తండాల్లో బుధవారం జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ ప్రెసిడెంట్ యాట నర్సింహల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశం అభివృద్ధి సాధించిందంటే మూలం రాజ్యాంగ అమలేనని, బీజేపీ విధానాలను ప్రతీ పౌరుడు వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనితవిజయ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు మానయ్య, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణనాయక్, ఆనంద్, శ్రీరాములు, బల్రామ్, రమణారెడ్డి, పంతూనాయక్, జంగయ్య, శ్రీకాంత్, శ్రీశైలం, అంజన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఖాదర్, వినోద్, కృష్ణనాయక్, అరవింద్, మహేశ్, పరీద్, పంతూ, వినోద్, ప్రసాద్ పాల్గొన్నారు.

హైటెన్షన్ నిర్వాసితులకు పరిహారం పెంచాలి

కడ్తాల్: 765కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్‌కు భూములు కోల్పోతున్న తమకు ప్రభుత్వం న్యాయమైన పరిహారమివ్వాలని కడ్తాల రైతులు ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కోరారు. మైసిగండికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు, రైతులు వినతిపత్రమిచ్చారు. కడ్తాలలో విద్యుత్ లైన్‌కు పోతున్న భూమి గజానికి రూ.5వేల పరిహారం ఇవ్వాలని కోరారు. రైతుల వినతిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో జంగారెడ్డి, రాములు, మహేశ్, వెంకటేశ్, గణేశ్, జంగయ్య, నర్సింహ, యాదయ్య, ఎల్లయ్య, రామకృష్ణ, పెంటారెడ్డి, గాంధీ, మల్లికార్జున్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పాండుయాదవ్, శ్రీరాములుగౌడ్, కేశవులుగౌడ్, కె.శ్రీను, నవీన్, చెన్నయ్య, కె.వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

తాండూరు రూరల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యమని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి అన్నారు. రాంపూర్, రాంపూర్‌మీది తండా, సిరిగిరిపేట్ గ్రామాల్లో జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సరైన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. నాయకులు అనిల్, ఉదయభాస్కర్‌రెడ్డి, జర్నప్ప, తులసీనాయక్, వెంకటయ్య, ఆశన్న, బుచ్చిరెడ్డి, రాంచంద్రారెడ్డి, రాములు, పురుషోత్తంరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగానికి ముప్పుగా బీజేపీ విధానాలు

కందుకూరు: రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, రాజ్యాంగ పరిరక్షణకు యువత నడుం బిగించాలని పీసీసీ ప్రచార కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణానాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దాసర్లపల్లి, దాసర్లపల్లితండా, సాయిరెడ్డిగూడలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రజలకు రాజ్యాంగ గొప్పతనాన్ని విడమర్చారు. దానిని రద్దు చేసేందుకు జరుగుతున్న కుట్రలను వివరించారు. ఏఎంసీ డైరెక్టర్లు యుగేందర్‌గౌడ్, సురేందర్, శారదశేఖర్, యాదయ్య, టి.బాల్‌రాజ్, పాండు, అఫ్జల్‌బేగ్, సత్యనారాయణ, కె.రాణాప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

వికారాబాద్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ ప్రభుత్వం ఈడీని వాడుకుంటూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై చార్జీషీట్‌ను జారీకి నిరసనగా బుధవారం వికారాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రధాని దిష్టి బొమ్మను దహనం చేశారు. భారత్ జోడో యాత్రలో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీకొచ్చిన ప్రజాధారణను ఓర్వలేక ఇలాంటి కేసులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రాంచందర్‌రెడ్డి, నర్సింహులు, సురేందర్, కృష్ణ, రమేష్, షరీఫ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, మురళి, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్యానాయక్, ఆసిఫ్, జంగయ్య, యాదయ్య, నర్సింహులు, మధుకర్, ఉస్మాన్, ఖలీద్, నిఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

మూన్‌వాకర్ వంశీకృష్ణపై డాక్యుమెంటరీ


వంశీకృష్ణ

తాండూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): తాండూరుకు చెందిన మూన్‌వాకర్ వంశీకృష్ణపై డాక్యుమెంటరీ ప్రసారం చేసేందుకు ఓ టీవీ చానల్ అంగీకరించింది. వీఐపీ వంశీకృష్ణకు అంతర్జాతీయంగా మరో గౌరవం దక్కింది. తాను సాధించిన రికార్డులపై జాతీయ మీడియా చానల్ ఇండియా టీవీ తన 'ఐబీఆర్ హీరోస్' ప్రత్యేక కార్యక్రమంలో డాక్యుమెంటరీ ప్రసారానికి అంగీకరించిందని వంశీకృష్ణ బుధవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. డాక్యుమెంటరీలో తన బాల్యం, విద్యాభ్యాసం, కళారంగంగా సాధించిన ఘనతలు ప్రసారం చేస్తారని తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు.

పెండింగ్ కేసులపై మైన్స్ శాఖ దృష్టి

తాండూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): పెండింగ్ కేసులపై తాండూరు మైన్స్ శాఖ దృష్టి సాధించింది. గడువులోపు రాయల్టీ, ఫైన్ చెల్లించని వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్(ఆర్ఆర్ఏ) ప్రయోగానికి అధికారులు సిద్ధమయ్యారు. బుధవారం మైన్స్ ఏడీ కార్యాలయంలో లీజు దారులతో హైదరాబాద్ రీజియన్ డీడీ గోవిందరాజు, తాండూరు మైన్స్ ఏడీ సత్యనారాయణ సమావేశమై చర్చించారు. 2011 నుంచి 2025 వరకు సుద్ద, నాపరాయికి సంబంధించి తాండూరు పరిధిలో 22కేసులు నమోదయ్యాయి. పెనాల్టీ చెల్లించాలని మైన్స్ నిర్వాహకులకు నోటీసులిచ్చారు. ఆరుగురు మాత్రం కొంత పెనాల్టీ చెల్లించారు. మరో 16మంది 7.62కోట్ల పెనాల్టీ చెల్లించాల్సి ఉంది. దీంతో మైన్స్ డీడీ.. ఇప్పటికైనా పెనాల్టీలు చెల్లించకుంటే ఆర్ఆర్‌యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. కాగా కొందరు పెనాల్టీని రివైజ్ చేయాలని ప్రభుత్వానికి అప్పీలు చేసుకున్నారు. 14ఏళ్ల నాటి పెనాల్టీ చెల్లించాలని అధికారులు హెచ్చరించారు.

భూవివాదం పరిష్కారం

సర్వేతో పట్టా భూముల హద్దులు వెలుగులోకి.. పొజిషన్ చూపి రైతులకు న్యాయం చేస్తామన్న అధికారులు

యాచారం, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వందేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాన్ని రెవెన్యూ, టీజీఐఐసీ, అటవీశాఖ అధికారులు బుధవారం పరిష్కరించారు. రైతుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో 104 సర్వే నెంబర్‌లో 516 ఎకరాల 24గుంటలుండగా... ఇందులో ఫార్మాసిటీ కోసం 468 ఎకరాలను గత ప్రభుత్వం సేకరించి 120 మంది రైతులకు పరిహారం చెల్లించింది. ఈ 468 ఎకరాల్లో 250 ఎకరాల భూదాన్‌భూమి ఉండగా అనర్హులకు పరిహారం ఎలా ఇచ్చారని లోకాయుక్తలో మాజీ సర్పంచ్ రమేష్ కేసు వేశారు. 104 సర్వే నెంబర్ భూమి సరిహద్దులు సక్రమంగా లేవు. దీంతో 109 సర్వే నెంబర్‌లో 377ఎకరాల 8 గుంటల పట్టా భూమి 104 సర్వే నంబర్‌లోనిది అనుకొని 50 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ సర్వే నంబర్లలో సరిహద్దులు సక్రమంగా లేకపోవడంతో వందేళ్లుగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తమకు న్యాయం చేసి ఆదుకోవాలని రైతులు ఇబ్రహీంపట్నం ఆర్‌డీవో అనంతరెడ్డికి విన్నవించారు. దీంతో బుధవారం రెవెన్యూ, టీజీఐఐసీ, అటవీశాఖ అధికారులు ఉమ్మడిగా సర్వే చేయగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. 109 సర్వే నంబర్‌లో 377ఎకరాల 8 గుంటల పట్టా భూమి ఉందని అధికారులు తేల్చారు. ఈ భూమిని రైతులకు కబ్జా చూపిస్తామని ఆర్డీవో, రెవెన్యూ, టీజీఐఐసీ, అటవీశాఖ అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. 114 సర్వే నెంబర్‌లో 420ఎకరాల 34గుంటల పట్టా భూమి ఉంది. ఇందులో 120 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. 118 సర్వే నెంబర్‌లో 476 ఎకరాల 04 గుంటల పట్టా భూమి ఉండగా... ఇందులో 50 మంది రైతులు భూమి సాగు చేసుకుంటున్నారు. ఈ భూములపై కూడా విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని ఆర్డీవో చెప్పారు.


తాటిపర్తిలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అయ్యప్ప

చీలాపూర్‌లో నో సర్వే!

40ఏళ్లుగా కొలతలకు నోచని భూములు

- సర్వే గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతోనే సమస్య
- రైతులు కోర్టును ఆశ్రయించినా జరగని సర్వేలు
- భూముల క్రయవిక్రయాలు బంద్!
- నేడు రెవెన్యూ మంత్రిని కలవనున్న రైతులు, గ్రామస్తులు



పరిగి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నా క్షేత్రస్థాయిల్లో భూ సమస్యలు పరిష్కారం కావడం లేదు. పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామ భూముల సర్వే రైతులకు శాపంగా మారింది. సరిహద్దులు తేల్చుకోవడంలో 40ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. నాయకులు, రైతులు అనేక సార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పూడూరు మండలం చీలాపూర్ రైతుల పరిస్థితి ఇది. గ్రామంలో 281సర్వే నంబర్లలో 850 ఎకరాల భూముంది. 270మంది పట్టాదారు రైతులు ఉన్నారు. భూముల రీ సర్వేపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే తాము సర్వే సమస్యను ఎదుర్కొంటున్నామని రైతులు చెబుతున్నారు. ధరణి, భూభారతి పోర్టళ్లు వచ్చినా తమ సమస్యను పరిష్కరించడం లేదని వాపోతున్నారు. 1982లో చీలాపూర్‌లో భూములపై రీ సర్వేను చేశారు. అప్పట్లో కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయగా సర్వేను పెండింగ్ పెట్టారు. గెజిట్ నోటిఫికేషన్ రాకుండా కొందరు అడ్డుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 2003లో భూముల సర్వే, రికార్డులను అమలుకు అధికారులు చర్యలు తీసుకున్నా, రీ సర్వే ముందు రికార్డులను లెక్కలోకి తీసుకున్నారు. భూముల క్రయ, విక్రయాలు జరిగాయి. 2018 తర్వాత నిర్వహించిన భూప్రక్షాళన, ఎల్ఆర్‌యూపీ, ధరణిలో భాగంగా రైతులు రీసర్వేకు ముందున్న రికార్డుల ఆధారంగానే నమోదు చేసుకున్నారు. కొత్తగా సర్వే చేయడం లేదు. గెజిట్ నోటిఫికేషన్ లేకుంటే భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగకూడదు. కొందరు క్రయ, విక్రయాలు చేసుకున్నారు. కొందరు రైతులు కోర్టులను ఆశ్రయించి సర్వే కోసం తిరుగుతున్నారు. తాజాగా గురువారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిగి, పూడూరుల్లో నిర్వహించే పర్యటనలో చీలాపూర్ రైతులు తమ సర్వే సమస్యను వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

అధికారుల తప్పిదం వల్లే



అధికారులు చేసిన తప్పిదం వల్లే మా ఊరిలో సర్వే సమస్యను ఎదుర్కొంటున్నాం. 40ఏళ్ల క్రితం భూములను సర్వే చేశారు. గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. అప్పటి నుంచి సమస్య పెండింగ్‌లోనే ఉంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతూనే ఉన్నాం. ఏ అధికారి కూడా చొరవ తీసుకుని పరిష్కరించడం లేదు.

- రామకృష్ణారెడ్డి, రైతు చీలాపూర్

క్రయ,విక్రయాలు నిలిచాయి



రీ సర్వే నోటిఫికేషన్ విడుదల చేయక భూముల క్రయ, విక్రయాలు నిలిచిపోయాయి. ఈ విషయంలో కలెక్టర్‌కు, ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో భూములు కొనేందుకు ఎవరూ రావడం లేదు. దీంతో మేం నష్టపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలి.

- రామస్వామి, గ్రామ నాయకుడు

ఏళ్లుగా సర్వే సమస్య వాస్తవమే..

చీలాపూర్ భూముల రీ సర్వే విషయం ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమే. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది. పట్టా పాసుపుస్తకాలు అయితే రైతులందరికీ జారీ చేశాం. రైతుల భూమి ఎక్కడికీ పోదు. క్రయవిక్రయాల సమస్య త్వరలోనే పరిష్కరించేలా చూస్తాం.

- భరత్‌కుమార్, తహసీల్దార్, పూడూరు

కోర్టును ఆశ్రయించినా ఫలితం లేదు



భూముల రీసర్వే సెటిల్‌మెంట్ గురించి ఏళ్లుగా అధికారులకు మొరపెట్టుకుంటున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. నా భర్త అంజనేయులు పేరిట సర్వే నంబరు 268లో 4.06ఎకరాల భూమి ఉంది. 2012 నుంచి సర్వే చేయాలని తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోకవడం లేదు. సర్వే కోసం కోర్టునూ ఆశ్రయించాం. అయినా సమస్య పరిష్కరించడం లేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో సర్వే జరిగేలా చూడాలి.

- కావలి అనిత, రైతు చీలాపూర్

'స్థానిక' ఎన్నికలకు సమాయత్తం కావాలి

ఆమనగల్లు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి):స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులంతా సమాయత్తమై పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం మున్సిపాలిటీ, మండలాధ్యక్షులు కర్నాటి విక్రమ్‌రెడ్డి, శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఆచారి హాజరై క్రియాశీల సభ్యత్వాలు, బలోపేతం, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజాసమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించారు. మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

పరిగి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి):వ్యవసాయ రంగ బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కేంద్ర వ్యవసాయాధికారి పజాయ్ అన్నారు. బుధవారం సుల్తాపూర్, రాపోల్ గ్రామాల్లో పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఎంపీఏ హర్షిత, నాయకుడు నాగవర్ధన్, రైతులు రాములు, గోపాల్‌రెడ్డి సమ్మయ్య పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో రక్తం కొరత

తాండూరు, ఏప్రిల్16(ఆంధ్రజ్యోతి): తాండూరు జిల్లా ఆస్పత్రిలో రక్తం కొరత ఏర్పడింది. ఆస్పత్రి 200 పడకలతో కొనసాగుతోంది. ఇక్కడి నుంచే మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి కావలసిన రక్తాన్ని అందజేస్తారు. ఎండాకాలం కావడంతో రక్తదాతలు రాక రక్తనిధి నిండుకుంది. ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.రవిశంకర్ చొరవతో ఈ నెల 17న(నేడు) ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అన్ని విభాగాల సిబ్బంది కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన సూచించారు.

గురుకులాలకు ఎంపిక

కొడంగల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. దివ్యశ్రీ, సాయి, అనుదీప్, గౌతమ్, తరుణ్, వరలక్ష్మి ఐదో తరగతిలో, శ్రీవల్లి, వైష్ణవి, వర్షిత్, సందీప్‌గౌడ్, వరుణ్, మనోజ్, శ్రావణ్ ఆరో తరగతికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్ తెలిపారు. బుధవారం విద్యార్థులను కరస్పాండెంట్ లక్ష్మీవెంకటయ్య అభినందించారు.

నాసిరకం ఆహారంపై అధికారుల ఆగ్రహం

- ఫుడ్‌కోర్టు యజమానికి రూ.5వేల జరిమానా

చేవెళ్ల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చేవెళ్లలోని ఎంజీ ఫుడ్‌కోర్టు(హోటల్)పై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపించారు. ఆహారం నాణ్యతగా లేదని జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఉన్న ఎంజీ ఫుడ్ కోర్టును బుధవారం టీపీవో మణిహారిక, ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఇతర అధికారులు హోటల్‌లోని కిచెన్‌షెడ్ తనిఖీ చేశారు. హోటల్‌లో అపరిశుభ్రంగా ఉందని గుర్తించారు. వంటకు ఉపయోగించే చికెన్, గుడ్లు కుళ్లిపోవడం, మటన్ ఇతర పదార్థాలు సైతం నాసిరకంగా ఉండడంతో నిర్వాహకులకు రూ.5వేల జరిమానా విధించారు. మున్ముందు ఇలాగే నడిపితే మరిన్ని కఠిన చర్యలు తీసుకోని హోటల్‌ను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు.



ఫుడ్‌కోర్టును తనిఖీ చేస్తున్న అధికారులు, కిచెన్‌లో కన్పించిన కుళ్లిన చికెన్

హోటల్‌ను సీజ్ చేయాలని డిమాండ్

చేవెళ్లలో ఫుడ్ కోర్టుల్లో అధికారులు తనిఖీల్లో నాణ్యత లేదని నిర్ధారణ కావడంతో స్థానికులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత పాటించని ఫుడ్‌కోర్టులు, హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని కోరారు. ఈ విషయంలో పోలీసులు, మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు ఉచిత కళ్ల అద్దాలు

- డీఎంహెచ్‌వో వెంకటరవణ


కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న వెంకటరవణ

వికారాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ ఐ స్క్రీనింగ్‌లో భాగంగా బడి పిల్లలకు ఉచిత కంటి అద్దాలను అందజేస్తుందని డీఎంహెచ్‌వో వెంకటరవణ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 69,201 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 55 మంది పిల్లలకు శస్త్రచికిత్సల నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి కంటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జీవరాజు, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్ డిప్యూటీ డెమో శ్రీనివాస్ పీఎంవోవో స్వామినాథ్ ఆర్‌ఈఎస్‌కే బృందం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

రైతులకు సత్వరమే న్యాయం

- పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందుకు చెప్పిన విధంగా ధరణిని బంగాళఖాతంలో వేసి, దాని స్థానంలో భూ భారతి పోర్టల్ తీసుకొచ్చినట్లు డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం పరిగిలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం సులభతరమయ్యేలా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు తెలిపారు. దీంతో రైతులకు సత్వరమే న్యాయం జరుతుందన్నారు. ఈ పోర్టల్‌పై రైతుల్లో అవగాహన కల్పించేందు గురువారం పరిగి, పూడూరు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అవరణలో నిర్మించిన అదనపు షెడ్‌ను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పరుశరాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్,ప్రధానకార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, డీసీసీ కార్యదర్శులు పాలాది శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక బజార్‌తో దళారులకు చెక్



ఆదిభట్లలో ఇసుక బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఆదిభట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఇసుక అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్లలో రాష్ట్ర ప్రభుత్వ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇసుక బజార్‌కు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఇసుక బజార్ ప్రారంభించామని, నేడు ఆదిభట్లలో ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. ఇల్లు కట్టుకునేవారు స్టాక్ యార్డుల నుంచే నేరుగా ఇంటికి ఇసుక తరలించడానికి ప్రభుత్వం ఆన్‌లైన్ యాప్ రూపొందించదన్నారు. దొడ్డు ఇసుక టన్నుకు రూ.1,600, సన్న ఇసుక టన్నుకు రూ.1,800కు అందిస్తామన్నారు. తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఎండీ సుశీల్‌కుమార్ మాట్లాడుతూ ఇసుకను తరలించడానికి ప్రభుత్వం వద్ద 1,600 లారీలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, నాయకులు మహిపాల్, శేఖర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, సీఐ రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

కందుకూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వెంచర్‌లో కలుపుకున్న ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని కొత్తగూడ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం తహసీల్దార్ కె.గోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బి.సంజీవరెడ్డి, ఎస్.శేఖర్‌గౌడ్, ఖదీర్ మాట్లాడారు. కందుకూరులోని సర్వే నంబర్ 797లోని 38గుంటల ప్రభుత్వ భూమిలో రైతువేదిక నిర్మించాలని ప్రొసీడింగ్స్ ఇచ్చారని.. అయితే నిర్మాణం చేయలేన్నారు. దాని పక్కనే ఉన్న వెంచర్‌లోకి ప్రభుత్వ భూమిని కలుపుకొని ప్లాట్లుచేశారన్నారు. పూర్వం నుంచి కొత్తగూడ, కందుకూరు జీపీల మీదుగా వచ్చే వర్షపునీరు పిల్లివాగు ద్వారా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులోకి వెళ్లేదని, వెంచర్ వేయడంతో పిల్లివాగులో నీరు పారడం లేదన్నారు. వాగు కూడా కబ్జా అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. దాని పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామస్తుల ఫిర్యాదుపై సర్వే చేయించి ప్రభుత్వ భూమిని రక్షిస్తామని చెప్పారు.

అభివృద్ధిలో అట్టడుగున!

(5వ పేజీ తరువాయి)

విధానాల ఆధారంగా జాబితాను ప్రకటించారు. కేంద్రప్రభుత్వం ప్రతిఏటా ప్రకటించే అచీవర్ జాబితాలో పర్వేద 46.76, ఇరుక్కుంట తండా 49.56, ఏర్వగూడ 50.14, టంగటూరు 51.05 స్కోరును సాధించి అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి.

శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ, మహారాజ్‌పేట్, దొంతాన్‌పల్లి, గోపులారం, మోకిల, మోకిల తాండ, శేరిగూడ, కొండాకల్, కొండాకల్ తాండ, శంకర్‌పల్లి, సింగాపురం తదితర గ్రామాలలో అత్యంత ఖరీదైన విల్లాలు, అపార్టుమెంట్ల కల్చర్ ఏర్పడింది. దీంతో పాటు ఫామ్ హౌజ్‌లు, ప్రముఖ రిసార్ట్‌లు ఉన్నాయి. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తల భూములున్నాయి. పలు రంగాలలో శంకర్‌పల్లి మండలం ముందంజలో ఉండగా పర్వేద, ఇరుక్కుంట తాండ, ఏర్వగూడ, టంగటూరు గ్రామాలు మాత్రం వెనుకంజలో నిలిచాయి. ప్రజాప్రతినిధులు చొరవ చూపకపోవడం, నిధుల కొరత, ఎంపీ, ఎమ్మెల్యేలు అభివృద్ధిని గాలికొదిలేయడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది.



టంగటూరులోని శ్మశానం వద్ద పారబోసిన చెత్త



పర్వేదలో అసంపూర్తిగా డంపింగ్‌యార్డు



పార్కింగ్‌కు అడ్డాగా టంగటూరు గ్రామసంత

సమస్యలకు నిలయం ఏర్వగూడ...

అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడంతో ఏర్వగూడ గ్రామపంచాయతీ సమస్యలకు నిలయంగా మారింది. పల్లెప్రకృతి వనం, నర్సరీ, డంపింగ్‌యార్డును నిర్వహణను గాలికొదిలేశారు. చెత్తను పూర్తిగా గ్రామ సమీపంలోని వాగులో పారబోస్తున్నారు. దీంతో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైంది. గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా త యారయ్యాయి. గ్రామానికి రోడ్డు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలో 22 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు.

అభివృద్ధి జరగలేదు..



గ్రామంలో ఐదేళ్ల నుంచి ఏ అభివృద్ధి పనులు జరుగలేదు. డంపింగ్‌యార్డు ఉన్నప్పటికీ చెత్తను వాగులో వేస్తుండటంతో నీరు కలుషితమవుతుంది. అంతర్గత రోడ్లన్నీ గుంతలమయంగా తయారయ్యాయి. గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు 5కి.మీల దూరంలోని శంకర్‌పల్లికి ఆటోలలో వెళ్తున్నారు.

- మన్నె పాండు ముదిరాజ్, ఏర్వగూడ మాజీసర్పంచ్

అభివృద్ధిలో కుంటుబడిన ఇరుక్కుంట తండా

ఇరుక్కుంట తండాలో సమస్యలు తాండవిస్తున్నాయి. గ్రామంలోని పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డు నిర్మించినా నిర్వహణ కరువైంది. ప్రభుత్వ స్థలలం లేక క్రీడా ప్రాంగణం, గ్రామసంతల నిర్మాణం జరగలేదు. ఉపాధ్యాయులు సక్రమంగా రాక పాఠశాల మూతబడింది. కాకర్లగుట్ట తండాలో అంగన్‌వాడీ సెంటర్ ఉన్నా అది కూడా అంతంత మాత్రంగానే నడుస్తున్నది. ఇకపోతే గత ఐదేళ్ల నుంచి ఎమ్మెల్యే, ఎంపీ నిధులు రాకపోవడంతో గ్రామంలో పూర్తిగా అభివృద్ధి కుంటుపడింది. అలాగే పొన్నగుట్ట తండాకు 2013-14 సంవత్సరంలో బీటి రోడ్డు కోసం రూ.1కోటి 3లక్షలు మంజూరు కాగా ఇప్పటి వరకు నిర్మాణం జరుగలేదు. సీసీ రోడ్ల కోసం ఎన్‌ఆర్‌ఈజీ నిధులు రూ.13లక్షలు రాగా పనులు చేపట్టలేదు. అయితే ఇరుక్కుంట, పొన్నగుట్ట, కాకర్లగుట్ట తండాలకు రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సులు మాత్రం వెళ్లడం లేదు.

మా తండాలను ఎవరూ పట్టించుకోవడం లేదు



తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారనే సంతోషమే గానీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. మండల పరిషత్ సాధారణ నిధులు రూ. 25లక్షలు మినహా ఐదేళ్ల నుంచి ఎంపీ, ఎమ్మెల్యే నిధుల్లో ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. సొంత డబ్బులతో బోర్లు, లైటింగ్ సిస్టమ్, వాటర్ పైప్‌లైన్లు వేయించాను. సొంత బోరు నుంచి గ్రామ ప్రజలకు తాగునీటిని అందించా.

- సంతోషికుమారి, ఇరుక్కుంట తండా మాజీ సర్పంచ్

టంగటూరులో అభివృద్ధి అంతంతే..

టంగటూరు గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా తయారైంది. మోకిల నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు నిధుల కొరతతో నిలిచిపోయింది. వంతెన నిర్మించినప్పటికీ కోర్టు వివాదంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉన్నప్పటికీ వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఆదివారం ఆసుపత్రికి ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది. క్రీడా ప్రాంగణం, శ్మశాన వాటిక మందు బాబులకు అడ్డాగా మారాయి. చెత్త డంపింగ్‌యార్డు నిరుపయోగంగా తయారైంది. పల్లె ప్రకృతి వనంలో పెంచిన చెట్లను నరికివేశారు. నర్సరీ నిర్వహణ సైతం సక్రమంగా లేదు. గ్రామ సంత నిరుపయోగంగా మారడంతో అందులో ఇతరులు నివాసం ఉంటున్నారు. ప్రైవేటు సంస్థ సుమారు రూ.2కోట్లతో గ్రామంలో మురుగు కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మించినట్లు సమాచారం.

అట్టడుగు స్థానంలో పర్వేద గ్రామం

జిల్లాలోనే పర్వేద గ్రామం అభివృద్ధిలో వెనుకంజలో నిలిచింది. గ్రామానికి రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేదు. మహిళలకు ఎలాంటి స్వయం ఉపాధి అవకాశాలు లేవు. గ్రామంలో పల్లెదవాఖాన ఉన్నప్పటికీ ఎప్పుడూ తెరిచిన పాపాన పోలేదు. ఎవరికైనా చిన్నపాటి రోగం వస్తే 7కిలో మీటర్ల దూరంలో ఉన్న శంకర్‌పల్లికి వెళ్లాల్సి వస్తుంది. రూ.22లక్షలతో రైతువేదిక నిర్మించినా నిరుపయోగంగా మారింది. ఇక పల్లె ప్రకృతివనం మందు బాబులకు అడ్డాగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. పర్వేద నుంచి సంకేపల్లి, అంతప్పగూడ, మడికట్టు గేటు నుంచి తంగడిపల్లి రోడ్డు వరకు రూ.2 కోట్ల 60లక్షలతో తారురోడ్డుకు నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదు.

అభివృద్ధికి ఆమడ దూరంలో కాచారం

శంషాబాద్ రూరల్ : సుస్థిరాభివృద్ధి, సుపరిపాలనలో మండల పరిధిలోని కాచారం వెనుకబడిపోయింది. నగరానికి కూత దగ్గర ఉన్న కాచారం.. జీవో 111 కారణంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. దాదాపు 1400 జనాభా ఉన్నా గ్రామం. గతంలో అనేక మంది సర్పంచ్‌లుగా చేశారు. కానీ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం విఫలమయ్యారు.

క్రైం కార్నర్

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కేశంపేట, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేశంపేట మండలం దత్తాయపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. కేశంపేట సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. దత్తాయపల్లి గ్రామానికి చెందిన వేణు(32) ప్రైవేటు డ్రైవర్‌గా విధులు నిర్వహించేవాడు. 8 ఏళ్ల క్రితం ఇప్పలపల్లికి చెందిన లత అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొంతకాలం సాఫీగా సాగిన వారి సంసారంలో ఇటీవల గొడవలు మొదలయ్యాయి. ఈక్రమంలో భార్య ఇంట్లో చెప్పకుండా అప్పుడప్పుడూ స్నేహితులు, బంధువుల ఇంటికి వెళ్లిపోయేది. కొన్నిరోజుల తరువాత తిరిగి వచ్చేది. ప్రేమవివాహం కావడంతో తల్లిగారింటికి మాత్రం వెళ్లేదికాదు. ఇలా ఇంట్లో చెప్పకుండా తరచూ వెళుతుండటంతో మనస్తాపానికి గురైన భర్త వేణు మద్యానికి బానిసయ్యాడు. గత మంగళవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కటుంబసభ్యులు షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో ఉస్మానియాకు తరలించారు. అక్కడ చికిత్స పొందతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. మృతుతు వేణుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడి తండ్రి నర్సింహచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పని కల్పిస్తామని నమ్మించి.. పుస్తెలతాడు, చెవికమ్మలు అపహరణ

- కూలి పనికోసం వేచి చూస్తున్న మహిళలే టార్గెట్‌గా దుండగుల దుశ్చర్య

చేవెళ్ల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): పని కల్పిస్తామని నమ్మించి ఇద్దరు మహిళల వద్ద బంగారం చోరీచేసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కర్ణాటకలోని సేడం ప్రాంతానికి చెందిన గొల్ల లక్ష్మి, వికారాబాద్ జిల్లా దోమ మండలం బస్‌పల్లికి చెందిన బోయ లక్ష్మిలు వారి భర్తలతో కలిసి బతుకుదెరువు కోసం కొన్నిరోజులుగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో నివాసముంటున్నారు. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం చేవెళ్లలోని కూలీల అడ్డా వద్దకు ఆ ఇద్దరు మహిళలు వచ్చారు. అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి మట్టి పని ఉందని బోయ లక్ష్మి, గొల్ల లక్ష్మిలతో మాట్లాడి తన బైక్‌పై తీసుకెళ్లాడు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధి మల్లారెడ్డిగూడ గేట్ సమీపంలోకి వెళ్లగానే.. బైక్‌ను ఆపి కొద్దిదూరం వరకు వెళ్లి మరో వ్యక్తికి ఫోన్ చేశాడు. అనంతరం ఫరా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో పని ఉందని అక్కడికి తీసుకెళ్లాడు. అనంతరం వారు వెంట తెచ్చుకున్న భోజనం చేయమని చెప్పాడు. తాగేందుకు నీళ్ల లేవని మహిళలు అడగారు. ఈక్రమలో వారిని మాటల్లో పెట్టిన దుండగుడు బోయలక్ష్మి మెడలో ఉన్న పుస్తెలతాడు, కమ్మలు బలవంతంగా తీసుకున్నాడు. వెంటనే గొల్ల లక్ష్మి తప్పించుకునేందుకు యత్నించగా మరో వ్యక్తి వచ్చి ఆమె చెవులకమ్మలు లాగి తీసుకొని పారిపోయాడు. దాంతో గొల్ల లక్ష్మి చెవులకు రక్తగాయాలు కావడంతో బోరున విలపించింది. గుర్తుతెలియని దుండగులు వారి నుంచి రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితులు చేవెళ్ల పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

నేటి నుంచి సదస్సులు

(5వ పేజీ తరువాయి)

అవగాహన సదస్సులు జరగనున్నాయి. ఈనెల 24న ఉదయం 10 గంటలకు మొయినాబాద్ మండలం, మధ్యాహ్నం 12.30 గంటలకు షాబాద్ మండలం, మధ్యాహ్నం 2.30 గంటలకు గండిపేట మండలంలో భూ భారతి చట్టంపై సదస్సులు నిర్వహించనున్నారు. ఈనెల 25న ఉదయం మంచాల, మధ్యాహ్నం ఇబ్రహీంపట్నంలో అవగాహన కల్పించనున్నారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు కొత్తూరు, మధ్యాహ్నం 12.30 గంటలకు నందిగామ, మధ్యాహ్నం 2.30 గంటలకు శంషాబాద్ మండలంలో, ఈనెల 28న ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్, మధ్యాహ్నం హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలంలో భూభారతి చట్టంపై సదస్సులు జరగనున్నాయి. ఈనెల 29న ఉదయం 10 గంటలకు మహేశ్వరం, మధ్యాహ్నం 12.30 గంటలకు కందుకూరు, 2.30 గంటలకు కడ్తాల్ మండలం, ఈనెల 30న చివరగా ఉదయం 10 గంటలకు శేరిలింగంపల్లి, మధ్యాహ్నం 12.30 గంటలకు రాజేంద్రనగర్, 2.30 గంటలకు బాలాపూర్ మండలంలో రెవన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

ఈజీఎస్ పనుల్లో అక్రమాలకు తావివ్వొద్దు



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీకాంత్

తలకొండపల్లి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి పనులు చేపట్టాలని ఎంపీడీవో శ్రీకాంత్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024-2025లో చేపట్టిన ఈజీఎస్ పనులకు సామాజిక తనిఖీ నేపథ్యంలో సోషల్ ఆడిట్ కో-ఆర్డినేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 ఏప్రిల్ 1నుంచి 2025 మార్చి 31వరకు చేసిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం నేటి(గురువారం) నుంచి ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చెప్పారు. ఎంపీవో లక్‌పతినాయక్, ఎస్‌ఆర్‌పీ చెన్నకేశవులు, ఏపీవో కృష్ణ, డీఆర్‌పీలు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మున్సిపల్ అధ్యక్షుడిగా యాదగిరేందర్



ఎమ్మెల్యే నుంచి నియామకపత్రం అందుకుంటున్న యాదగిరేందర్

ఆదిభట్ల, ఏప్రిల్ 16(ఆంధ్ర జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆదిభట్ల మున్సిపల్ అధ్యక్షుడిగా మంగల్‌పల్లికి చెందిన చిలుక యాదగిరేందర్‌ను నియమించారు. బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తుర్రూర్ క్యాంప్ కార్యాలయంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. యాదగిరేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించండి

షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఆర్జేడీ జయప్రదను గ్రామస్తులు కోరారు. హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో బుధవారం ప్రిన్సిపాల్ మంజుల, గ్రామస్తులు శ్యాంసుందర్, మల్లేష్‌లు వారిని కలిశారు. గతంలో కళాశాల భవన నిర్మాణం కోసం రూ.55 లక్షలు మంజూరైనాయని, ఆ నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని కోరారు. అలాగే అటెండర్ లేక ఇబ్బందిగా ఉందని, వెంటనే నియమించాలి కోరారు. స్పందించిన కమిషనర్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల 25 వసంతాల వేడుకలకు రావాలని వారిని ఆహ్వానించగా తప్పకుండా వస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకూడదు : ఎంపీడీవో

శంకర్‌పల్లి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారి సురేష్‌బాబుతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్య రాకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. చేతి పంపులను రిపేర్ చేయించాలని, నల్లా లీకేజీలను అరికట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాను త్వరితగతిన రూపొందించాలన్నారు. తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి వర్మి కంపోస్టును తయారు చేయాలని వివరించారు. ఇంటి పన్ను వంద శాతం వసూలయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎంపీవో గిరిరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శులున్నారు.

గ్రామీణ ప్రజలకు వైద్యసేవలందించాలి



మెడికల్ కళాశాల విద్యార్థులతో మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించాలని, సేవే లక్ష్యంగా పని చేయాలి ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో ప్రీకాన్వకేషన్ డేను పురస్కరించుకొని మొదటి సంవత్సరం బ్యాచ్(2019) విద్యార్థులకు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేందర్ రెడ్డి మట్లాడుతూ.. మొదటి బ్యాచ్ పూర్తిచేసిన విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా వైద్యసేవలందించాలని సూచించారు. డీన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జోయారాణి, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ మొక్కలపై అపోహలొద్దు

కడ్తాల్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కోనోకార్పస్ మొక్కలపై ప్రజలు అపోహలు వీడి రక్షించుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గ గ్రీన్ ఇండియా చాలెంజ్ ఇన్‌చార్జి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమాల్లో భాగంగా నాటిన కోనోకార్పస్ మొక్కలపై లేనిపోని అపోహలు సృష్టించి వాటిని తొలగించడం దారునమన్నారు. కడ్తాల మండల కేంద్రంలో బుధవారం గ్రీన్ ఇండియా చాలెంజ్, వనప్రేమికులతో కలిసి హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి డివైడర్‌పై కొమ్మలను తొలగించిన కోనోకార్పస్ మొక్కల వద్ద ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. సిద్దిగారి దాసు, మూడ రవి, మహేశ్, కృష్ణ, విక్రమ్, రాము, శ్రీశైలం పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

తలకొండపల్లి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): అకాల, వడగండ్ల వర్షానికి పంటలు కోల్పోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు తుప్పరి శేఖర్‌గౌడ్ కోరారు. ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం అందించాలని డి మాండ్ చేశారు. బదునాపూర్‌లో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిపంటను బీజేపీ నాయకులతో కలిసి శేఖర్‌గౌడ్ బుధవారం పరిశీలించా రు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నష్టం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. అశోక్‌గౌడ్, చెన్నయ్య, గణపతి, శివశంకర్, రమేశ్, ప్రశాంత్, శ్రీనాథ్, వనజ తదితరులున్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరం



తుక్కుగూడలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మహేశ్వరం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరమని మహేశ్వరం అగ్నిమాపక కేంద్రం అధికారి నాగార్జున అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం తుక్కుగూడలోని రాంకీ విల్లాలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

ఆలయ భూమిలో నుంచి విద్యుత్ లైన్ వేయొద్దు

చౌదరిగూడ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): కొందర్గు మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయ భూముల్లో నుంచి విద్యుత్‌లైన్ వేయవద్దని బుధవారం తహసీల్దార్ రమేష్ కుమార్‌కు ఆలయ పాలకమండలి లిఖితపూర్వకంగా బుధవారం ఫిర్యాదు చేసింది. ఆలయ భూముల నుంచి ఓ ప్రైవేటు వెంచర్‌కు విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌లైన్ వేశారని, ఎలాంటి అనుముతులు లేకుండా వేసిన విద్యుత్ లైన్ తొలగించాలని కోరారు. పాలక మండలి సభ్యులు వేణుగోపాల్, అశోక్‌లు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

మంచాల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): యువత సేవా కార్యక్రమాల నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మార్పీఎస్ జేఏసీ నియోజకవర్గ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ అన్నారు. మండల పరిధి ఆరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి బస్టాండు చౌరస్తాలో మంకు గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం వారు ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, శంకరయ్య, జోగు నర్సింహ, బుచ్చయ్య, పి.గోపాల్, కొండిగారి శ్రవణ్, జోగు వినోద్‌కుమార్, తదితరులున్నారు.

హన్మంత్ రెడ్డికి ఘన సన్మానం

ఆమనగల్లు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు హన్మంత్ రెడ్డిని ఆమనగల్లు పట్టణంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని హన్మంత్‌రెడ్డి సందర్శించారు. అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో హన్మంత్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. న్యాయవాదుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆమనగల్లు పట్టణంలో సబ్‌కోర్టు ఏర్పాటుకు, కోర్టు భవనానికి స్థలం కేటాయింపునకు ప్రభుత్వపరంగా సహకారం అందించాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్‌గౌడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మల్లేశ్, న్యాయవాదులు తదితరులున్నారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయానికి విరాళం

మాడ్గుల, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్కపల్లిలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించుటకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లు తిరుపతిరెడ్డి, రాఘవేందర్‌చారిలు ముం దుకువచ్చారు. ఈమేరకు రూ.2లక్షల15వేల విరాళం గౌడ కులస్తులకు బుధవారం అందచేశారు. దండు శేఖర్‌గౌడ్, జంగయ్య, దండు తిరుపతిగౌడ్, సంజీవ, శ్రీను, కిష్టయ్యలు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం మండల నాయకులు ఎంపీడీవో సరితకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు పి.యాదయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఎంపీవో గీత, ఏపీవో ఎన్ను రవీందర్‌రెడ్డి, మండల నాయకులు కె.పెంటయ్య, బి.రవి, శేఖర్, రాజేందర్, ఎం.రాములు, పి.గణేష్, ఎన్.యాదయ్య, తదితరులున్నారు.

సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కడ్తాల : కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది

ఆమనగల్లు/కడ్తాల్/నందిగామ/కేశంపేట/ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): పోషకాలతో కూడిన ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లిలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పోషక పదర్థాల ప్రదర్శన నిర్వహించారు. పోషక విలువల గురించి ప్రజలకు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. టీచర్లు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు. కడ్తాల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ శబరి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని నందిగామ ఎంపీడీవో సుమతి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన పోషణపక్షం వారోత్సవాల్లో సీడీపీవో షబానాతో కలిసి ఆమె పాల్గొన్నారు. వైద్యాధికారి స్రవంతి, సూపర్‌వైజర్ లక్ష్మీబాయి, టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకురుతుందని కేశంపేట సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్యా సింగ్ సూచించారు. మండల కేంద్రంలో పోషణపక్ష కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్)లో భాగంగా జిమ్స్ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. జిమ్స్ వైద్యకళాశాల వైద్యులు, కార్యదర్శి విద్యావతి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఇబ్రహీంపట్నం సీడీపీవో కె.వినితాదేవి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పోషణపక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సీహెచ్‌సీ వైద్యురాలు సరిత మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నాటినుంచి పౌష్టికాహారంతోపాటు ఆనందంగా గడపాలన్నారు. కమిషనర్ రవీంద్రసాగర్ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో మహిళ తీసుకునే అలవాట్లతోనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫాం, మెటీరియల్, ఎదుగుదలకు సంబంధించి పరికరాలు అందజేశారు. అలాగే పౌష్టికాహారం మేళా నిర్వహించారు. సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సెర్ప్ ఏపీఎం రవీందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం : గర్భిణులు, తల్లులకు పౌష్టికాహారం అందజేసిన సీడీపీవో వినితాదేవి



నందిగామ : ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీవో షబానా